


మీ ఆనందము
ఎంత గొప్పదగును
**అధ్యక్షులు హెన్రీ బి. ఐరింగ్ చేత**

# దేవుని చేత పిలువబడి మరియు జనుల చేత ఆమోదింపబడుట

సంఘ సభ్యులుగా, మనము సేవ చేయు పిలుపులందు జనులను ఆమోదించుటకు తరచుగా ఆహ్వానించబడతాము. కొన్ని సంవత్సరముల క్రితము ప్రభువు యొక్క సేవకులను ఆమోదించుట అనగా అర్ధమేమిటని ఒక 18-సంవత్సరముల-వయస్సుగల విద్యార్థి నాకు చూపించాడు. నేను ఇప్పటికీ అతని వినయముగల ఉదాహరణచే దీవించబడియున్నాను.

కళాశాలలో అతడు అప్పుడే తన మొదటి సంవత్సరము ప్రారంభించాడు. ఒక పెద్ద విశ్వవిద్యాలయములో తన విద్యను చదువును ప్రారంభించుటకు అతడు ఇంటిని విడిచిపెట్టి వెళ్ళేముందు అతడు బాప్తీస్మము తీసుకొని ఒక సంవత్సరము కాలేదు. నేను అక్కడ అతని బిషప్పుగా సేవ చేసాను.

స్కూలు సంవత్సరము మొదలైనప్పుడు, బిషప్పు కార్యాలయములో అతనితో నేను మౌఖిక సమావేశము చేసాను. ఒక క్రొత్త ప్రదేశములో అతని యొక్క సవాళ్ళను గూర్చి మాట్లాడుట తప్ప, నాకు ఆ మొదటి సంభాషణలో తక్కువ గుర్తున్నది, కానీ మా రెండవ సంభాషణను నేను ఎన్నడు మర్చిపోను.

నా కార్యాలయములో నన్ను కలుసుకోవాలని అతడు నన్ను అడిగాడు. "మనమిద్దరం కలిసి ప్రార్థన చేసుకొనెదమా, మరియు నేను మాట్లాడవచ్చునా?" అని అతడు చెప్పినప్పుడు నేను ఆశ్చర్యపడ్డాను., నేను అప్పటికే ప్రార్థన చేసానని అతడు కూడా ఆలాగునే చేసియుంటాడని అనుకుంటున్నానని చెప్పబోయాను. బదులుగా నేను అంగీకరించాను.

బిషప్పు దేవుని చేత పిలవబడ్డారని తాను ఎరుగుదుననే సాక్ష్యముతో అతడు తన ప్రార్ధనను ప్రారంభించాడు. గొప్ప ఆత్మీయ పర్యావసానం గల విషయములో అతడు ఏమి చేయవలెనో నాకు చెప్పవలెనని దేవునిని అడిగాడు. తన అవసరములు బిషప్పుకు అప్పటికే తెలుసునని మరియు తాను వినవలసినవసరమైన సలహాను ఇస్తాడని దేవునితో ఆ యువకుడు చెప్పాడు.

అతడు చెప్పుచుండగా, అతడు ఎదుర్కొను ప్రత్యేకమైన ప్రమాదములు నా మనస్సులోనికి వచ్చాయి. సలహా చాలా సరళమైనది కానీ అది గొప్ప స్పష్టతతో ఇవ్వబడింది: ఎల్లప్పుడు ప్రార్థన చేయుము, ఆజ్ఞలను పాటించుము, మరియు భయపడకుము.

ఒక నాయకుడు తాను నడిపించుటకు పిలవబడిన వారి యొక్క విశ్వాసము మరియు ప్రార్థనలచేత ఆమోదింపబడి అతనితో దేవుడు చేయగల దానిని సంఘములో ఒక సంవత్సరము ఉన్న, ఆ యువకుడు మాదిరి ద్వారా నేర్పించాడు. సంఘములోని సాధారణ సమ్మతి చట్టము యొక్క శక్తిని ఆ యువకుడు నాకు రుజువు చేసి చూపించాడు (సి మరియు ని 26:2 చూడుము). ప్రభువు తన సేవకులను బయల్పాటు ద్వారా పిలిచినప్పటికీ, వారు సేవచేయుటకు పిలవబడిన వారి చేత వారు ఆమోదించబడిన తరువాత మాత్రమే వారు పని చేయగలరు.

మన ఆమోదపు ఓటు చేత, మనము గంభీరమైన వాగ్దానములు చేస్తాము. ప్రభువు యొక్క సేవకుల కొరకు ప్రార్థన చేస్తామని మనము వాగ్దానము చేస్తాము మరియు ఆయన వారిని నడిపించి మరియు బలపరుచును

(సి మరియు ని 93:51 చూడుము). వారి సలహాయందు మరియు ఎప్పుడైననూ వారి పిలుపులలో వారు పని చేయునప్పుడుదేవుని నుండి ప్రేరేపణను పొందుట కొరకు ఎదురు చూసెదమని మనము ప్రమాణము చేయుదుము (సి మరియు ని 1:38 చూడుము)

ఆ వాగ్దానము మన హృదయములలో తరుచుగా క్రొత్తదిగా చేసుకొనవలసిన అవసరమున్నది. మీ సబ్బాతు బడి బోధకుడు దేవుని ఆత్మచే బోధించుటకు ప్రయత్నించును, కానీ మీరు చేయు విధముగనే, మీ బోధకుడు తరగతి ముందర పొరపాట్లు చేయవచ్చును. అయినప్పటికినీ, ప్రేరేపణలు కలుగు సమయముల కొరకు మీరు వినుట మరియు చూచుటకై నిర్ణయించుకొనవచ్చును. కొన్ని సమయములలో కొన్ని తప్పిదములు మరియు ఆ బోధకుడిని దేవుడు ఆమోదిస్తున్నాడని చాలా తరచుగా వచ్చు నిదర్శనమును మీరు గమనించవచ్చును.

ఒక వ్యక్తిని ఆమోదించుటకు మన చేతిని పైకెత్తినప్పుడు, ఆ వ్యక్తి నేరవేర్చుటకు పిలువబడిన ప్రభువు ఉద్దేశ్యము ఏదైనా పని చేస్తామని మనము ఒప్పుకొనవలెను. మా బిడ్డలు చిన్నవారిగా ఉన్నప్పుడు, మా వార్డులో చిన్న బిడ్డలకు బోధించుటకు నా భార్య పిలువబడెను. ఆమెను ఆమోదించుటకు నేను నా చేతిని పైకెత్తుట మాత్రమే కాదు, కానీ నేను ఆమె కొరకు ప్రార్థన కూడ చేసాను మరియు తరువాత ఆమెకు సహాయము చేయుటకు అనుమతిని అడిగాను. స్త్రీలు చేయు పనిని ప్రశంసించు పాఠములను నేను పొందాను మరియు బిడ్డల కొరకు ప్రభువు యొక్క ప్రేమ నా కుటుంబమును మరియు నా జీవితమును ఇప్పటికీ దీవించును.

సంవత్సరముల క్రితము తన బిషప్పును ఆమోదించిన ఆ యువకుడితో ఇటీవల మాట్లాడాను. ప్రభువు మరియు జనులు అతడిని ఒక మిషనరీగా అతని పిలుపును, స్టేకు అధ్యక్షునిగా, మరియు తండ్రిగా ఆమోదించినారని నేను తెలుసుకున్నాను. మా సంభాషణ ముగిసినప్పుడు, “నేను ఇప్పటికీ మీ కొరకు ప్రతీ రోజు ప్రార్థన చేస్తాను” అని అతడన్నాడు.

మనకు సేవచేయుటకు దేవుని చేత పిలుపబడిన వారి కొరకు ప్రతీ రోజు ప్రార్థించుటకు మనము తీర్మానించగలము. అతను లేక ఆమె సేవ చేత మనలను దీవించిన వారికి మనము కృతజ్ఞతలు చెప్పవచ్చును. మనము ఆమోదించిన వారు మనలను స్వచ్ఛంద సేవకులుగా అడిగినప్పుడు మనము ముందుకు అడుగువేయుటకు నిర్ణయించుకొనవచ్చును.[1]

ఆయన రాజ్యములో ప్రభువు యొక్క సేవకులను ఆదరించిన వారిని ఆయన సాటిలేని శక్తి చేత ఆమోదించును. ఆ దీవెన మనందరికీ అవసరము.

**వివరణలు**

1. సంఘ అధ్యక్షుల యొక్క బోధనలను చూడుము: జోసఫ్ ఎఫ్. స్మిత్ (1998), 211-12.

### ఈ సందేశము నుండి బోధనలు

సందేశమును పంచుకొనిన తరువాత, క్రింది వ్యాఖ్యానమును చదువుటకు ఆలోచించుము: “మీరు విధేయతగా, విశ్వాసముగా, మరియు శ్రద్ధగా ఉన్నయెడల ప్రభువు మిమ్ములను తన చేతులలో సాధనముగా చేయును. . . . జనసమూహముతో ఆమోదింపబడి మరియు నియమించబడినప్పుడు మీరు చేర్చబడిన బలమును పొందుతారు” (బోధించుట, కంటే ఏ పిలుపు గొప్పది కాదు [1991], 20). ఒక బరువైన వస్తువునకు చుట్టూ మీ కుటుంబమును సమకూర్చుము మరియు ఒక వ్యక్తిని దానిని పైకెత్తమని అడుగుము. ఒకసారి మరొక వ్యక్తిని చేరుస్తూ, ఆ వస్తువును పైకెత్తుటకు సహాయము కొరకు మరొక కుటుంబ సభ్యులను ఆహ్వానించుము. ప్రతీ ఒక్కరు సహాయము చేయునప్పుడు ఏమి జరుగునో చర్చించుము. ఇతరుల యొక్క పిలుపులలో మనము ఆమోదించుటకు ఆచరణాత్మక పద్ధతులను గూర్చి అధ్యక్షులు ఐరింగ్ ఉద్ఘాటించి చెప్పిన సలహాను గూర్చి ఆలోచించుము.

## యువత

# మా సబ్బాతు బడి బోధకునికి మా ధన్యవాదములు

**పేరు నిలిపివేయబడినది**

మా సబ్బాతు బడి తరగతి ఎల్లప్పుడూ భక్తిగల గౌరవంగా ఉండదు. ప్రతీ వారము పాఠమును వినుట నాకు ఇష్టము, కానీ కొన్ని సార్లు మా తరగతిలో ఇతరులకు వినుట ఇష్టము లేనిదిగా కనిపించేది. మా బోధకుడు బోధించుటకు ప్రయత్నించుచుండగా, తరుచూ వారు ఒకరినొకరితో మాట్లాడుకొంటారు లేక ఎలక్ట్రానిక్ పరికరములతో ఆటలు ఆడుకొంటారు. విచారకరంగా, కొన్నిసార్లు నేనే సమస్య యొక్క భాగముగా నేను కనుగొనేవాడిని.

ఒక వారమున మేము సాధారణముగా కంటే దారుణంగా ఉన్నాము,, మరియు తరగతి యొక్క ఆఖరిన, మా బోధకురాలు కన్నీటికి తగ్గించుకొనెను ఎందుకనగా ఆమె

పాఠమును ఎవరూ ఆలకించలేదు. మేము తరగతి గదిని వదిలి బయటకు వెళ్ళుచుండగా, ఆమె కోసం నేను బాధపడ్డాను.

ఆ మరుసటి ఆదివారము మా బోధకురాలు వివరించునదేమనగా ఆ వారము నడిపింపు కొరకు వెతుకుతూ, తాను చాలా ప్రార్థన చేసానని, మరియు సంఘ చిత్రమును తాను మాకు చూపించాల్సిన అవసరమున్నదని ఆమెకు స్ఫురించెను. ఆమె చిత్రమును ప్రారంభించెను, అది యేసు క్రీస్తు యొక్క జీవితము మరియు ఆయన చేసిన అద్భుతములను గూర్చి ఉన్నది.

ఆ సాయంకాలమున నేను ఆ చిత్రమును గూర్చి ఆలోచించగా, నేను ఏదో ప్రత్యేకంగా భావించాను. ఇదివరకటి కంటె ఎక్కువగా నేను ఆత్మను అనుభూతిచెందుతున్నానని హఠాత్తుగా నేను గ్రహించాను. వెంటనే నేను రక్షకుని వలె మరి ఎక్కువుగా అగుటకు నా జీవితములో మార్పులను చేసుకోవాలని కోరుచున్నానని నిర్ణయించాను మరియు ఆ రోజు సబ్బాతు బడిలోని అనుభవము నా సాక్ష్యమును గొప్పగా బలపరిచెనని నేను తెలుసుకొన్నాను. నేను మా సబ్బాతు బడి బోధకురాలికి మరియు ప్రతీ వారము మా తరగతి కొరకు ఆమె చేసిన ప్రతీదానికి చాలా కృతజ్ఞత కలిగియున్నాను.

© 2012 by Intellectual Reserve, Inc. అన్ని హక్కులు కలిగియున్నది. భారతదేశము నందు ముద్రించబడినది. ఆంగ్ల ఆమోదము: 6/11. అనువాద ఆమోదము: 6/11. Translation of *First Presidency Message, June 2012*. యొక్క అనువాదము, Telugu. 10366 421

# దర్శించి బోధించు—ఒక పరిశుద్ధమైన నియోజనము

**విశ్వాసము, కుటుంబము, ఉపశమనము**

*ఈ సందేశమును అధ్యయనము చేయుము, మరియు మీరు దర్శించు సహోదరీలతో తగిన విధంగా దీనిని చర్చించుము. మీ సహోదరీలను బలపరచుటలో సహాయపడేందుకు మరియు ఉపశమన సమాజమును మీ స్వంత జీవితంలో క్రియాశీలకంగా చేసేందుకు ప్రశ్నలను ఉపయోగించుము.*

దర్శించు బోధకులుగా, నిర్వర్తించుటకు ఒక ముఖ్యమైన ఆత్మీయ మిషను మనకు ఉన్నది. "వార్డు యొక్క నియమించబడిన కాపరి బిషప్పు, ఒకే సమయమున ప్రభువు యొక్క గొర్రెలన్నింటికి కావలికాయుట సాధ్యపడదు. ప్రేరేపించబడిన దర్శించు బోధకులు అతడికి సహాయపడుటపై ఆయన ఆధారపడును."[1] వెదకుచూ మరియు బయల్పాటును పొందుచూ ప్రతీ సహోదరిని కావలి కాచుటకు ఎవరిని నియమించాలన్నది ముఖ్యమైనది.

వ్యక్తులు మరియు కుటుంబాల అవసరములను ఉపశమన సమాజపు అధ్యక్షత్వము యొక్క సభ్యులు ప్రార్థనాపూర్వకంగా చర్చించినప్పుడు ప్రేరేపణ మొదలగును. అప్పుడు, బిషప్పు యొక్క అంగీకారముతో, ఉపశమన సమాజపు అధ్యక్షత్వము అప్పగింత ఇచ్చు విధానమేమనగా దర్శించు బోధించుట అనునది ఒక ముఖ్యమైన ఆత్మీయ బాధ్యత అని సహోదరీలు గ్రహించునట్లు సహాయపడుట.[2]

దర్శించు బోధకులు ప్రతీ సహోదరిని మనఃపూర్వకంగా ఎరిగి ప్రేమించినప్పుడు, ఆమె విశ్వాసము బలపరచుటకు సహాయపడును, మరియు అవసరమైనప్పుడు సేవనిచ్చును. వారు దర్శించిన ప్రతీ సహోదరి యొక్క ఆత్మీయ మరియు భౌతిక అవసరములకు ఏ విధముగా ప్రత్యుత్తరమివ్వవలెనో తెలుసుకొనుటకు వారు వ్యక్తిగత ప్రేరేపణను వెదకుతారు.[3]

"శాతములపై కన్నా జనులపై మన దృష్టిసారించినప్పుడు దర్శించు బోధన ప్రభువు యొక్క కార్యమగును. వాస్తవముగా, దర్శించు బోధన ఎప్పుడూ ముగియదు. ఒక పని కన్నా అది ఎక్కువగా జీవితము యొక్క విధానముగా ఉన్నది."[4]

### *లేఖనముల నుండి*

మత్తయి 22:36-40; యోహాను 13:34-35; ఆల్మా 37:6-7

### *మన చరిత్ర నుండి*

ఎలైజా ఆర్. స్నో, రెండవ ఉపశమన సమాజపు ప్రధాన అధ్యక్షురాలు బోధించెను, "బోధకుని యొక్క కార్యాలయము ఒక ఉన్నతమైన మరియు పరిశుద్ధమైన కార్యాలయము." ఆమె దర్శించు బోధకులకు సలహానిచ్చెను వారు గృహములను దర్శించు ముందుగా "దేవుని యొక్క జ్ఞానము, వినయము, ప్రేమ యొక్క ఆత్మతో నింపబడాలి" ఆవిధంగా వారు ఆత్మీయముగానే కాకుండా ఐహిక అవసరములను తెలుసుకొని తీర్చగలుగుతారు. ఆమె చెప్పెను, "శాంతి మరియు ఓదార్పుగల మాటలను మాట్లాడాలని మీరనుకొనవచ్చు, మరియు ఒక సహోదరి చలిని అనుభవించుటను మీరు కనుగొనిన యెడల, మీరు చిన్న బిడ్డనుమీ గుండెకు తీసుకున్నట్లుగా ఆమెను మీ హృదయమునకు తీసుకొని మరియు (ఆమెను) వెచ్చగా చేయుము."[5]

తొలి ఉపశమన సమాజపు సహోదరీలు చేసినట్టు విశ్వాసముతో మనము ముందుకు వెళ్ళినప్పుడు, మనతో పరిశుద్ధాత్మ ఉండును మరియు మనము దర్శించిన ప్రతీ సహోదరికి ఏ విధముగా సహాయము చేయవలెనో మనము ప్రేరేపించబడతాము.

"శక్తి కొరకు కాకుండా జ్ఞానము కొరకు (మనము) వెదకాలి," అని సహోదరి స్నో చెప్పారు, "మరియు (మనము) జ్ఞానమును సాధన చేయుటకు (మనము) సమస్త శక్తిని కలిగియుంటాము."[6]

**వివరణలు**

1. జూలీ బి. బెక్, "ఉపశమన సమాజము: ఒక పరిశుద్ధమైన కార్యము," లియహోనా నవం. 2009, 114.
2. చేతి పుస్తకము 2: సంఘమును నిర్వహించుట (2010), 9.5; 9.5.2 చూడుము.
3. చేతి పుస్తకము 2, 9.5.1 చూడుము.
4. జూలీ బి. బెక్, లియహోనా, నవం. 2009, 114.
5. ఎలైజా ఆర్. స్నో, నా రాజ్యములోని కుమార్తెలు లో: ఉపశమన సమాజము యొక్క చరిత్ర మరియు కార్యము (2011), 108.
6. ఎలైజా ఆర్. స్నో, నా రాజ్యములోని కుమార్తెలు లో, 45–46.

## *నేనేమి చేయగలను?*

1. దర్శించు బోధకురాలిగా నా ముఖ్యమైన బాధ్యతను నెరవేర్చుటకు నా సామర్ధ్యమును నేను ఏ విధముగా మెరుగుపరుచుకోగలను?
2. దర్శించు బోధకురాలిగా నేను దర్శించు బోధకులుగా వారి బాధ్యతను నెరవేర్చుటకు ఇతర సహోదరీలకు ఎలా సహాయము చేయగలను?

అదనపు సమాచారము కొరకు, www.reliefsociety.lds.org వెళ్ళుము.

© 2012 by Intellectual Reserve, Inc. అన్ని హక్కులు కలిగియున్నది. భారతదేశము నందు ముద్రించబడినది. ఆంగ్ల ఆమోదము: 6/11. అనువాద ఆమోదము: 6/11.
Translation of *Visiting Teaching Message, June 2012* యొక్క అనువాదము, Telugu. 10366 421